క్లుప్తంగా

గ్రంథాలయంలో అదనపు గదులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేసిన దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ గాంధీపార్కులో గ్రంథాలయం అదనపు గదుల నిర్మాణానికి మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.11 లక్షలతో ఈ నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, డే కేర్ సెంటర్ సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు వెలిగేటి చంద్రమోహన్, టి.జనార్దన్‌రావు, రాఘవయ్య, పుల్లయ్య, డీఈ స్వరూప రాణి, ఏఈ నవ్య జ్యోతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, బీసీ సెల్ వన్ టౌన్ అధ్యక్షుడు గౌతం బాబా తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

ఖమ్మం అర్బన్: ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణోతు బన్సీ నాయక్, జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో సుమారుగా ఐదు లక్షల మంది గిరిజనులు ఉన్నారని, వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, గిరిజన సమస్యలు పరిష్కరించేందుకు గతంలో ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, తక్షణమే ఆ హామీని అమలు చేయాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై కేసు

తిరుమలాయపాలెం: మండలంలోని ఎదుళ్లచెరువు గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిని అసభ్య పదజాలంతో దూషించి విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో ఓ వ్యక్తిపై శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 25న గ్రామంలో మురుగునీటి కాల్వ శుభ్రం చేసే క్రమంలో గ్రామానికి చెందిన వై.ఇంద్రయ్య పంచాయతీ కార్యదర్శి మాధవిని దూషించి విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం


నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని బద్యాతండాకు బీఆర్‌ఎస్ కార్యకర్త తేజావత్ శాంతి ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. అలాగే, పువ్వాడ ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వీరూనాయక్‌తో పాటు నాయకులు చిరుమామిళ్ల రవికిరణ్, మండదపు సుధాకర్, పెంట్యా, భూక్య దేవా, లాలూ, రవి, లక్‌పతి, గౌస్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కస్టడీ
వినోద	2018
సాయిరాం	మళ్లీ పెళ్లి
ఆదిత్య	బిచ్చగాడు 2
శ్రీనివాస	మేమ్ ఫేమస్
సుందర్	ది కేరళ స్టోరీ

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	64		10
కాకర	50	చుక్కకూర	2
బీర	36		10
దొండ	18	తోటకూర	2
దోసకాయ	24		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	70		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	24	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		15
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	46		15
క్యాప్సికం	64	-ఖమ్మం వ్యవసాయం	

బండ్లు తూలుతున్నాయి!

నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల వెంటే వైన్స్‌లు, బెల్ట్ షాపులు
- పేరుకే ఫ్యామిలీ దాబాలు.. లోపల అంతా మద్యం మయం
- మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు


కూసుమంచిలో ఖమ్మం సూర్యాపేట ప్రధాన రహదారి పక్కన వైన్స్

ఖమ్మంరూరల్: రహదారులపై వాహనాలు తూలుతూ వెళ్తున్నాయి. ఆయా రహదారుల వెంట ఉన్న దాబాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు, సిట్టింగ్‌లు నడుస్తున్నాయి. అదే విధంగా రహదారుల వెంట వైన్స్‌లు కూడా నిబంధనలకు విరుద్ధంగా వెలిశాయి. జాతీయ, రాష్ట్ర రహదారులకు కిలోమీటర్ దూరంలో వైన్స్‌లు, బార్లు ఏర్పాటు చేయాలన్న నిబంధనలకు నీళ్లొదలడంతో రహదారుల పక్కన మద్యం ఏరులై పారుతోంది. ఫలితంగా ప్రమాదాలతో రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. హైవేల పక్కన బార్లు, వైన్స్‌లు, బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. నిబంధనలకు విరుద్ధంగా దాబాల్లో, హోటళ్లలో మద్యం అమ్మకాలు, బయట నుండి మద్యం తెచ్చుకొని సిట్టింగ్‌లు చేయడం కూడా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీంతో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ విషయాలన్నీ తెలిసినప్పటికీ ఎక్సైజ్, పోలీస్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదో ఎవరికీ అర్థం కావడం లేదనే ఆరోపణలున్నాయి. డ్రంకెన్ డ్రైవ్ కింద ప్రతీ ఏటా కేసులు నమోదు చేస్తున్నా, మరి దాబాల్లో, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మద్యం దుకాణాల్లో, వైన్స్‌లపై చర్యలు తీసుకున్న దాఖలాలు శూన్యం. అతివేగంగా నడిపే వాహనాలను గుర్తించే సెన్సార్లు ఒకటి అర మాత్రమే ఉన్నట్లు, దీంతో వాహనాల వేగాన్ని నియంత్రించలేకపోతున్నారని తెలుస్తోంది.

విచ్చలవిడిగా మద్యం..

ఖమ్మంరూరల్ మండలం, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, పాలేరులలో అనధికారికంగా నడుస్తున్న దాబాల్లో రెస్టారెంట్లలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. రూరల్ మండలం కోదాడక్రాస్‌రోడ్, ఏదులాపురం క్రాస్‌రోడ్, పల్లెగూడెం ఏరియాల్లో, పాలేరు రిజర్వాయర్ పక్కన వందల కొద్ది దాబాలున్నాయి. నిబంధనల విరుద్ధంగా నిర్వాహకులు యథేచ్ఛగా మద్యం అమ్మకాలు చేస్తూ సిట్టింగ్‌లు చేయిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి ఒంటి గంట వరకు కూడా దాబాల్లో, హోటళ్లు తెరిచే ఉంచి మద్యంకు తోడు తినుబండారాలు అందుబాటులో ఉంచుతుండటంతో రహదారిపై వెళ్లే వాహనదారులు మద్యం సేవించి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలా ఈఏడాదిలో ఒక్క రూరల్ మండలంలోనే మద్యం సేవించి ప్రమాదాలకు గురై 25 మంది వరకు మృత్యువాత పడ్డారు. అయితే ఇవన్నీ పోలీస్ రికార్డుల్లో మాత్రం మామూలు ప్రమాదాలుగానే ఉంటున్నాయి.

రోడ్డు దిగితే మద్యం..

వైన్ షాపులు, బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా ప్రధాన రహదారుల వెంబడి వెలిశాయి. దీంతో వాహనదారులకు రోడ్డు దిగితే మద్యం అందుబాటులో ఉంటోంది. అయితే ప్రధాన రహదారులకు కనీసం కిలోమీటర్ దూరంలో ఇలాంటి వైన్స్, బెల్ట్ దుకాణాలు ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. కానీ వాటి నిర్వాహకులు ఇవేమీ తమకు వర్తించవన్న ధోరణిలో ఆయా దుకాణాలు నడుపుతున్నారు. ఏది ఏమైనా రోడ్డు ప్రమదాలకు నిలయాలుగా మారుతున్న రోడ్డు, పక్కన నిబంధనలకు విరుద్ధంగా దాబాల్లో, హోటళ్లల్లో, బెల్ట్‌షాపుల్లో, వైన్స్‌లలో మద్యం అమ్మకాలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.


దాబాలో కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు (ఫైల్)

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సీఎం సంకల్పం


ఎంపీ రవిచంద్రను సన్మానిస్తున్న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు

ఖమ్మం సహకారనగర్: జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఏడాది పదవీకాలం పూర్తయిన సందర్భంగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యాన శుక్రవారం ఎంపీ రవిచంద్రను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 18న ఖమ్మంలో జరిగిన బీఆర్‌ఎస్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఖమ్మం జర్నలిస్టులకు వరాలు కురిపించిన నేపథ్యాన విధివిధానాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవితో పాటు వెన్నెబోయిన సాంబశివరావు, వి.రామకృష్ణ, శెట్టి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కొత్త బస్టాండ్ సమీపాన ఏర్పాటుచేసిన కిడ్స్ క్లబ్ ప్లే జోన్‌ను రవిచంద్ర ప్రారంభించారు. నిర్వాహకులు శెట్టి రంగారావు, ఆకుల గాంధీ, పారా నాగేశ్వరరావు, నూతక్కి విష్ణుమూర్తి, గుండాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీ షర్ట్‌లు ఆవిష్కరించిన ఎంపీ

ఖమ్మం స్పోర్ట్స్: హైదరాబాద్‌లో ఈనెల 28 నుంచి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు క్రీడాకారుల టీ షర్ట్‌లను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం ఆవిష్కరించారు. డీవైఎస్‌ఓ ఎ.పరంధామరెడ్డితో పాటు మురళీధర్ పాల్గొన్నారు

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి


రామదాసు మందిరంలో పూజలు చేస్తున్న శిరీష, తదితరులు

నేలకొండపల్లి: ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని అడిషనల్ డీఆర్‌డీఓ శిరీష ఆదేశించారు. మండలంలోని గువ్వలగూడెం, నేలకొండపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. మస్టర్ తనిఖీ చేశారు. కూలీలను అడిగి సమస్యలను తెలుసుకుని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం మండలకేంద్రంలోని రామదాసు ధ్యాన మందిరాన్ని సందర్శించారు. అర్చకులు సౌమిత్ర రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు వాడిన బావిని పరిశీలించారు. రామదాసు కాంస్య విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. రామదాసు జీవిత చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ కె.జమలారెడ్డి, ఈజీఎస్ ఏపీఓ సునీత, ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్ ఏర్పాట్లు పరిశీలన


ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే నిరుద్యోగమార్చ్ ఏర్పాట్లను బీజేపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. మార్చ్ నిర్వహించే జెడ్పీ సెంటర్, వైరా రోడ్డు, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీకాంత్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌ఎస్‌ఎస్ ప్రభాకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఉప్పల శారద, జిల్లా ఇన్‌చార్జ్ రమేష్ తదితరులు మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో లక్షలాదిమంది నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రశ్నా పత్రాల లీకేజీపై ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని, దీనిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేయించాలనే డిమాండ్‌తో నిరుద్యోగ మార్చ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్, శ్యామ్ రాథోడ్, ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, డీకొండ శ్యామ్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

‘ప్రజాగర్జన’ను జయప్రదం చేయండి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

ఖమ్మం అర్బన్: జూన్ 4న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ కోరారు. శుక్రవారం నగరంలోని 14, 15 డివిజన్‌లోని కొత్తగూడెం శాఖ కార్యాలయంలో ప్రజాగర్జనను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. గత నెల రోజులుగా ప్రజాపోరు, ప్రజా చైతన్య యాత్రలను నిర్వహించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, నాయకులు గొడుగురాము, పగడాల అనంతరాములు, చింతకాయల లక్ష్మీ నారాయణ, కాంపాటి తిరపయ్య, వాకదాని వలరాజు, ఫకీర్, ఎం.భాస్కర్, అమరారపు ఉపేందర్, బి.రామ్మూర్తి, చింతకాయల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు

బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న జయశ్రీ

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలో జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో బాస్కెట్‌బాల్ విజేతగా మమత మెడికల్ కాలేజీ జట్టు నిలిచింది. ఈ మేరకు జట్టు సభ్యులు, పీడీ శివను మమత మెడికల్ కళాశాల వ్యవస్థాపకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కళాశాల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ శుక్రవారం అభినందించారు.

మజ్జిగ పంపిణీ


మజ్జిగ పంపిణీ ప్రారంభిస్తున్న కృష్ణ

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నగరంలోని త్రీటౌన్ వర్తక సంఘం భవనం ఎదుట శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు కైలాసపు వేణు గోపాల్‌రావు, జంగిలి రమణ, పెనుగొండ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నివాళి..


నివాళులర్పిస్తున్న రవీందర్‌రెడ్డి

కూసుమంచి: మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన వారికి శుక్రవారం షర్మిళ వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బండెల కాంతారావు, దారా సుధాకర్, ఆలేటి రాంబాబు, కొబ్బు ప్రసాద్ పాల్గొన్నారు.

డాక్టర్స్ మెడికల్ అకాడమీకి ర్యాంకులు

ఖమ్మంసహకారనగర్: తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో అగ్రికల్చర్ విభాగం నుంచి డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ తెలిపారు. ఈమేరకు సహస్రస్వాతి 504, మనస్వినిరాజ్ 588, శ్రీవిద్య 611, ఉజ్వల 1,000వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. అలాగే, త్రివేణి 1,188, స్నేహిత 1,205, కావ్యసుధ 1,221, లహరి 1,275, సాయిశ్రీ 1,365, నిఖిత 1,390, అమూల్య 1,542, శ్రీకీర్తి 1,664, చేతన ప్రియాంక 1,782 ర్యాంకులు సాధించారని తెలిపారు.

మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ఖమ్మంసహకారనగర్: మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయన్నా న్యాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి తెలిపారు. శుక్రవారం మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరించి వినతిపత్రాని డీఆర్వో శిరీషకు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి, గౌరవ అధ్యక్షురాలు తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి


శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడు, తాళ్లచెరువు గ్రామాల్లో శుక్రవారం కంటి వెలుగు వైద్య శిబిరాలను ఎంపీపీ మంగీలాల్, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలను పరిష్కరించేందుకు ఉచితంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, వైద్యాధికారులు రామారావు, వసుంధర సర్పంచ్‌లు పోలెపొంగు సంజీవయ్య, జోగుపర్తి లక్ష్మి, ఎంపీటీసీలు కరుణ, చుంచు వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్ పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి


వనజీవి రామయ్య ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటున్న చరణ్‌రెడ్డి

ఖమ్మంరూరల్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాచిరాజుగూడెంలో కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె నిర్మాణానికి జరిగిన శంకుస్థాపనలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రస్తుత బీఆర్‌ఎస్ పాలనలో కనీసం రైతులకు ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీ హామీ ఇంతవరకు నెరవేర్చకపోవడం బీఆర్‌ఎస్ ప్రజావ్యతిరేక పాలనకు అద్దం పడుతోందన్నారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి. రామయ్యను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా సురేష్‌నాయక్, బాణోత్ పాప, వెంకట్రావు, చారి, కె.నరేష్‌రెడ్డి, మధు, వెంకటేశ్వరరావు, రామయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో యాజమాన్యం

ముగిసిన సమ్మర్ క్యాంప్

ఖమ్మంసహకారనగర్: నగరంలోని స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో నెల రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ మేరకు విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జీఓ 45ను రద్దు చేయాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్ర ఫిషరీస్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా ముదిరాజ్‌ను నియమిస్తూ విడుదల చేసిన జీఓ 45ను తక్షణమే రద్దు చేసి గంగపుత్రులకు న్యాయం చేయాలని గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నం ప్రసన్నకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డీఆర్వో శిరీషకు వినతిపత్రం అందజేశాక ఆయన మాట్లాడుతూ... సనాతనమైన సంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రులు చేపల వృత్తే జీవనాధారంగా కొనసాగుతున్నారని, గతంలో సీఎం కేసీఆర్ సైతం గంగపుత్రులకే ప్రాధాన్యత ఉంటుందని చెప్పారన్నారు. ఈ మేరకు ఫిషరీస్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తిని తొలగించి గంగపుత్రులకు కేటాయించాలని కోరారు. నాయకులు సుధాకర్, తిరుపతయ్య, వంగాల వెంకట్, శ్రీనివాస ప్రసాద్, చేతి కృష్ణ, జి.శ్రీనివాసరావు, కన్నం రమేష్, దుర్గేష్, యుగేందర్, దోలి లక్ష్మీ నారాయణ, మల్లయ్య, వెంకట సత్యానారాయణ, రామచందర్, పిల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

పేదల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న కేవీ.రెడ్డి

నేలకొండపల్లి: పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని చెరువుమాధారం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లతో భయంతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపిక లో విధి విధినాలు బహిరంగంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యరదేశి నరసింహారావు, బీరెడ్డి యాకయ్య, పాలకుర్తి స్వామి, నూకతోటి లక్ష్మయ్య, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

టీవీ మెకానిక్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: టీవీ మెకానిక్‌లకు ప్రభుత్వం ఆదుకోవాలని టీవీ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగ్ ప్రసాద్ కోరారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం కూడా తమను గుర్తించడం లేదన్నారు. ఇళ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లిబాబు, కోశాధికారి పెండ్యాల నాగేశ్వరరావు, వాహబ్, కాశిం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నర్సింగ్ ప్రసాద్

ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌తో ఆరోగ్యం


ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: ఇళ్లల్లో ఉన్న చెత్తను, పనికిరాని పాత ప్లాస్టిక్ తదితర వాటిని ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌కు అందజేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అన్నారు. శుక్రవారం నగరంలోని 41వ డివిజన్‌లో ఆర్‌ఆర్‌ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్) సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యం కాపాడుకునేందుకు ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓ రోజా, నగర దీపిక మల్లిక, డివిజన్ జవాన్ సంపత్, రెహానా, మణి, రమాదేవి, పర్వీన్, గోరీబీ, కిషోర్, శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.